**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది. 31.01.2018.**

# విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్‌లో పదవీవిరమణ పొందిన ఐదుగురు పోలీస్ సిబ్బందికి ఆత్మీయ వీడ్కోలు

విధి నిర్వహణలో భాగంగా విజయవాడ నగర పోలీస్ కమిషనరేట్ పరిధిలో వివిధ పోలీస్‌స్టేషన్లు మరియు విభాగాలలో సుదీర్ఘకాలం ఉద్యోగ బాధ్యతలు నిర్వర్తించి, కర్తవ్య పాలనలో చిత్తశుద్ధి, అంకిత భావంతో పోలీస్ శాఖ ద్వారా ప్రజలకు విశిష్ట సేవలందించి పదవీవిరమణ చేసిన ఐదుగురు పోలీస్ సిబ్బందికి వీడ్కోళ్ళ అభినందన సభ ది.31.01.2018న నిర్వహించడం జరిగింది.

పోలీస్ కమిషనర్ కార్యాలయం నందు నిర్వహించిన అభినందన సభలో పదవీ విరమణ చేస్తున్న ఒక ఎస్.ఐ, ముగ్గురు హెచ్‌సిలు మరియు ఒక ఏ.ఆర్.హెచ్‌సిలను పోలీస్ కమీషనర్ శ్రీ డి.గౌతం సవాంగ్ ఐపియస్ గారు పూలమాలతో సన్మానించి, పోలీస్ శాఖ ద్వారా ప్రజలకు సమర్ధవంతమైన సేవలు అందించినందుకు అభినందించి వారికి పెన్షన్ బెనిఫిట్స్ అందజేశారు.

## పదవీవిరమణ పొందిన వారి వివరాలు

1) అజిత్ సింగ్ పోలీస్‌స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న ఎస్.ఐ. శ్రీ సి.హెచ్.సోమేశ్వర రావు

2) సిటీ స్పెషల్ బ్రాంచ్‌లో విధులు నిర్వహిస్తున్న హెడ్‌కానిస్టేబుల్-1059 శ్రీ పి.సాయి కుమార్

3) 2వ ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న హెడ్‌కానిస్టేబుల్-1598 శ్రీ వి.గోవింద రావు

4) 2వ ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న హెడ్‌కానిస్టేబుల్-1421 శ్రీ పి.సుబ్రహ్మణ్యం

5) సిటీఆర్మ్‌డ్ రిజర్వ్ ఏ.ఆర్.ఆర్.ఎస్.ఐ-913 శ్రీ ఎ.వి.వి.మాధవ రావు

కార్యక్రమంలో విజయవాడ జాయింట్ పోలీస్ కమీషనర్ శ్రీ బి.వి.రమణకుమార్ ఐపిఎస్, అడ్మిన్ డిసిపి శ్రీ జె.బ్రహ్మారెడ్డి, లా & ఆర్డర్ 1 డిసిపి డా॥ శ్రీ గజరావు భూపాల్ ఐపిఎస్, స్పెషల్ బ్రాంచ్ ఏసిపి శ్రీ ఎస్.రమేష్ బాబు, సిటీ ఆర్మ్‌డ్ రిజర్వ్ ఏసిపి శ్రీ కె.కోటేశ్వరావు, ఏఓ శ్రీ రాజాభాస్కర్ విజయవాడ పోలీస్ అసోషియేషన్ అధ్యక్షులు శ్రీ సోమయ్య మరియు అసోషియేషన్ సభ్యులు అలాగే పదవీవిరమణ చేసిన పోలీసు సిబ్బంది కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

-- xx --